ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన ఎగుమతి ప్రోత్సాహక మిషన్ పథకం - ప్రపంచ పోటితత్వాన్ని పెంచి, వ్యాపార కార్యకలాపాలను సాఫీగా సాగేలా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో బోట్స్వానా ఈరోజు ప్రాజెక్ట్ చీతా కింద – భారత్ కు 8 చిరుతలను అప్పగిస్తోంది.
3. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై నమోదైన నేరారోపణల కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ - ఈరోజు తీర్పు ప్రకటిస్తుంది.
4. గోవాలోని పనాజీలో జరుగుతున్న FIDE చెస్ ప్రపంచ కప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు అర్జున్ ఎరిగైసి, ఆర్ ప్రజ్ఞానంద, పి.హరికృష్ణ ఈరోజు నాలుగో రౌండ్ టై-బ్రేక్ మ్యాచ్ లో పోటి పడతారు.

------------------------------

## PM-CABINET DECISIONS

కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన ఎగుమతి ప్రోత్సాహక మిషన్ పథకం ప్రపంచ పోటితత్వాన్ని పెంచి, వ్యాపార కార్యకలాపాలను సాఫీగా సాగేలా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తద్వారా భారత్ స్వయం సమృద్ధి దేశంగా ఎదిగేందుకు సహాయ పడుతుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను మోదీ సామాజిక మాద్యమ పోస్టులో ప్రశంసించారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్ - MSMEలు, మొదటిసారి ఎగుమతి చేసేవారికి సహాయపడుతుందని మోదీ అన్నారు. కీలక ఖనిజాలకు రాయల్టీ రేట్లను

హేతుబద్ధీకరించాలనే కేంద్ర మంత్రివర్గం నిర్ణయం - స్థిరత్వం, స్వావలంబనను పెంచుతుందని ప్రధానమంత్రి చెప్పారు. ఈ నిర్ణయం వల్ల ఎగుమతి రంగం బలోపేతం కావడంతో పాటు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని మోదీ అన్నారు.

**NSD**

-----------------------

**NT. CABINET- RESOLUTION**

ఢిల్లీ కారు పేలుడులో జరిగిన ప్రాణనష్టం పట్ల విచారం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రాణాలను కోల్పోయిన వారికి గౌరవసూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించింది. జాతీయ భద్రతతో పాటు  భారతీయులందరి ప్రాణాలను, శ్రేయస్సును కాపాడాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని మంత్రివర్గం పునరుద్ఘాటించింది. కేబినెట్ సమావేశం తర్వాత కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... మృతుల కుటుంబాలకు మంత్రివర్గం  సంతాపాన్ని తెలుపిందన్నారు. అమాయకులు ప్రాణాలు కోల్పోవడానికి దారితీసిన ఈ దుర్మార్గపు, పిరికి చర్యను మంత్రివర్గం ఖండించిందని అన్నారు.

**BYTE – ASHWINI VAISHNAV**

**NSD**

-----------------------

**DELHI METRO**

ఇదిలా ఉండగా భద్రతా కారణాలతో లాల్ ఖిల్లా మెట్రో స్టేషన్ ను తదుపరి నోటీసు వచ్చే వరకు మూసివేస్తామని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ తెలిపింది. సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారులో పేలుడు జరిగిన తర్వాత లాల్ ఖిల్లా మెట్రో స్టేషన్ ను మూసివేశారు.

**NSD**

-----------------------

**PREZ BOTSWANA - CHEETAH HANDOVER**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో బోట్స్వానా ఈరోజు ప్రాజెక్ట్ చీతా కింద – భారత్ కు 8 చిరుతలను అప్పగిస్తుంది. దశాబ్దాల తరబడి చిరుత పులులు అంతరించిపోయిన తర్వాత భారత్ లో వాటిని తిరిగి ప్రవేశపెట్టడం భారత్ చేపట్టిన ఒక వినూత్న ప్రయత్నమని రాష్ట్రపతి అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, బోట్స్వానా అధ్యక్షుడు డుమా బోకో మధ్య ద్వైపాక్షిక చర్చల ముగింపు సందర్భంగా నిన్న జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు.

**BYTE - MURMU**

ఈ రోజు ముర్ము పర్యటనను ముగించే ముందు బోట్స్వానాలోని ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు.

**NSD**

-----------------------

**BIHAR- COUNTING**

బీహార్‌లో 38 జిల్లాల్లోని 46 కేంద్రాలలో రేపు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. సీల్ చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. రేపు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------

**PARLIAMENT-COMMITTEE**

రాజ్యాంగం 130వ సవరణ బిల్లు 2025, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు 2025, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వం సవరణ బిల్లు 2025ను పరిశీలనకు ఏర్పాటు చేసిన పార్లమెంటు సంయుక్త కమిటీకి - బిజెపి ఎంపి అపరాజిత సారంగి - చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 31 మంది సభ్యుల కమిటీలో ప్రతిపక్షాల నుంచి నలుగురు సభ్యులు, బిజెపి నుండి 15 మంది, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి 11 మందితో పాటు ఒక నామినేటెడ్ సభ్యుడు ఉన్నారు.

బిజెపి లోక్‌సభ ఎంపిలు రవిశంకర్ ప్రసాద్, భర్తృహరి మహతాబ్, ప్రధాన్ బారువా, బ్రిజ్‌మోహన్ అగర్వాల్, విష్ణు దయాళ్ రామ్, డి కె అరుణ, పర్షోత్తంభాయ్ రూపాలా, అనురాగ్ ఠాకూర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

**NSD**

----------------------

**BANGLADESH**

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై నమోదైన నేరారోపణల కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఈరోజు తీర్పు ప్రకటిస్తుంది. జూలై 2024లో ఆమె ప్రభుత్వాన్ని కూల్చివేసిన తిరుగుబాటుకు సంబంధించిన కేసులో  హసీనా నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా హసీనా పార్టీ బంగ్లాదేశ్ అవామీ లీగ్ - ఈరోజు దేశవ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చింది.

**NSD**

----------------------

**US**

అమెరికాలో 43 రోజుల పాటు కొనసాగిన షట్‌డౌన్ ను ముగించేందుకు ఉద్దేశించిన  ఫెడరల్ నిధుల ప్యాకేజీని యుఎస్ కాంగ్రెస్ ఆమోదించింది. ఈ నిధుల బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయనున్నారని వైట్ హౌస్ తెలిపింది. వారాల తరబడి కొనసాగిన రాజకీయ ప్రతిష్టంభన తర్వాత అమెరికా చరిత్రలో ఇప్పటివరకు సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్‌ను ముగించే అవకాశం ఉంది. ఈ వారం ప్రారంభంలో యుఎస్ సెనేట్ ఈ బిల్లును ఆమోదించిన తర్వాత, యుఎస్ ప్రతినిధుల సభలో 222 ఓట్లకు గాను 209 ఓట్లతో నిధుల బిల్లు ఆమోదం పొందింది. దాదాపు అందరు రిపబ్లికన్లు, కొంతమంది డెమొక్రాట్లు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు.

**NSD**

----------------------

**FIDE**

గోవాలోని పనాజీలో జరుగుతున్న FIDE చెస్ ప్రపంచ కప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు అర్జున్ ఎరిగైసి, ఆర్ ప్రజ్ఞానంద, పి.హరికృష్ణ ఈరోజు నాలుగో రౌండ్ టై-బ్రేక్ మ్యాచ్ లో పోటీ పడతారు. ఈ మధ్యాహ్నం 3 గంటలకు ఈ మ్యాచ్లు ప్రారంభమవుతాయి. అంతకుముందు, అర్జున్ హంగేరీకి చెందిన పీటర్ లెకోతో జరిగిన మ్యాచ్  డ్రా కాగా, ప్రజ్ఞానంద రష్యాకు చెందిన డేనియల్ డుబోవ్‌తో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

**NSD**

-----------------------

**IMD-WEATHER**

కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాలలో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్ తూర్పు మధ్యప్రదేశ్‌లలో ఈ రోజు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని పేర్కొంది. ఈశాన్య భారత్ లో దట్టమైన పొగమంచు ఉంటుందని, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుండి మూడు డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు అతుందని తెలిపింది.

**NSD**

-----------------------

**JAISHANKAR G-7 FMM**

కెనడాలోని నయాగరాలో జరిగిన G7 విదేశాంగ మంత్రుల సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ పాల్గొన్నారు. "ఇంధన భద్రత ఖనిజాలపై ఔట్రీచ్ సెషన్"లో జైసంకర్ మాట్లాడుతూ.. అంచనా వేసే సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, స్థితిస్థాపకతను పెంపొందించడం అనే ఆవశ్యకత గురించి ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

-----------------------

**GOYAL- TRIBAL BUSINESS CONCLAVE**

గిరిజన ఉత్పత్తులను  అంతర్జాతీయ మార్కెట్లలో ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్  అన్నారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరమ్ సమక్షంలో న్యూఢిల్లీలో జరిగిన  గిరిజన వ్యాపార సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గిరిజన వస్తువులు వారి చేతిపనులకు దేశీయ ,అంతర్జాతీయ మార్కెట్లు అపారఅవకాశాలను అందిస్తున్నాయని  గోయల్ తెలిపారు.

**NSD**

----------------------

**SB** **DP-I**

**13-11-2025**

**PM-CABINET DECISIONS**

Prime Minister Narendra Modi has said that the credit guarantee scheme for Exporters, approved by the Union Cabinet yesterday, will boost global competitiveness, ensure smooth business operations and will help India become a self-reliant nation. In a series of social media posts, Mr. Modi lauded the decisions taken by the Union Cabinet. He added that the Export Promotion Mission (EPM) will improve export competitiveness, help MSMEs, first-time exporters and sectors that are labour-intensive. Mr. Modi mentioned that EPM brings together key stakeholders to build a mechanism that is outcome based and effective. The Prime Minister further asserted that the union cabinet's decision of rationalization of royalty rates for critical minerals will boost sustainability and self-reliance. He highlighted that this move will strengthen supply chains and create new job opportunities.

**PRIYA/1005HRS**

**<><><>**

BJP MP Aparajita Sarangi has been appointed as chairperson of the Joint Committee of Parliament to examine the Constitution (130th Amendment) Bill 2025, The Jammu and Kashmir Reorganisation (Amendment) Bill 2025, and the Government Of Union Territories (Amendment) Bill 2025. The 31-

member panel has four members from the opposition ranks, 15 from the BJP, 11 from NDA constituents and one nominated member.

A Lok Sabha Bulletin said, BJP Lok Sabha MPs Ravi Shankar Prasad, Bhartruhari Mahtab, Pradan Baruah, Brijmohan Agrawal, Vishnu Dayal Ram, D K Aruna, Parshottambhai Rupala, and Anurag Thakur are part of the committee.

**<><><>**

Botswana will today handover Cheetahs for translocation to India under Project Cheetah. This was announced during the joint press briefing yesterday at the end of bilateral talks between President Droupadi Murmu and her Botswana counterpart Duma Boko.

Today, President Murmu is also scheduled to interact with the members of the Indian community in Botswana before concluding her visit.

**<><><>**

Counting of Votes for the Assembly Elections in Bihar will take place tommorow. The votes will be counted at 46 counting centres across the 38 districts of Bihar. The Electronic Voting Machines (EVMs), in which the electoral fortune of all the candidates have been sealed, were kept under tight security in strong rooms. Our correspondent reports that the counting will begin at 8 AM tomorrow.

**<><><>**

Delhi Metro Rail Corporation has said that Lal Quila Metro Station will remain closed till further notice due to security reasons. In a social media post, it said that all other stations are functional as normal. The Lal Quila Metro Station was closed after the blast in a car near Red Fort in Delhi on Monday.

**<><><>**

The International Crimes Tribunal (ICT) of Bangladesh is set to deliver its verdict today in the case against former Prime Minister Sheikh Hasina. Ms Hasina currently faces charges of crimes against humanity, linked to the July 2024 uprising that toppled her government. Meanwhile, Hasina's party Bangladesh Awami League has called for a nationwide dawn-to-dusk lockdown today in protest.

**<><><>**

The United States Congress approved the federal funding package to reopen the government after a record 43-day shutdown. The bill has now been sent to US President Donald Trump for his signature. As per the White House, the US President will be signing the funding bill on camera

from the Oval Office. This measure is likely to end the longest-ever government shutdown in US history, following weeks of bitter political deadlock over an Obamacare-related programme opposed by Republicans. After the bill was passed by the US Senate earlier this week, the US House of Representatives passed the funding bill by a vote of 222 to 209, with nearly all Republicans and a handful of Democrats voting in favour.

**<><><>**

India Meteorological Department has forecast heavy rainfall at isolated places over Kerala and Mahe today. Cold wave to severe cold wave conditions over Chhattisgarh, East Rajasthan and East Madhya Pradesh will prevail today. Shallow to moderate fog conditions and drop in minimum temperature by two to three degree Celsius is predicted over Northeast India.

**<><><>**

In FIDE Chess World Cup, Grandmaster Arjun Erigaisi, R Praggnanandhaa and Pentala Harikrishna will play Round-4 tie-breaks in Goa today. The games will begin at 3 PM. Earlier, Arjun played well contested draw against Peter Leko of Hungary, while Praggnanandhaa played draw against Russia's Daniil Dubov. Similarly, Harikrishna blundered a pawn and found himself in a bit of pickle, but managed to escape with a draw against Nils Grandelius of Sweden.